మోగిన బడిగంట

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బంజారాహిల్స్,జూన్ 12: చెట్ల కొమ్మల తొలగింపు, మెయింటెనెన్స్ పనుల కారణంగా బంజారాహిల్స్ సబ్ డివిజన్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం వరకు రోడ్ నంబర్ 12 సబ్‌స్టేషన్ పరిధిలోని బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12, సితారా హోటల్, హెచ్‌డీఎఫ్‌సీ వెనకాల ప్రాంతం, రేణుకా చౌదరి నివాసం, ఎల్లారెడ్డి గూడ సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రగతి నగర్ బ్రైట్ స్కూల్, ఎల్ఐసీ కాలనీ, ఉషా ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదు. కమాండ్ కంట్రోల్ సబ్‌స్టేషన్ పరిధిలోని బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12 శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్, అక్బరుద్దీన్ ఒవైసీ నివాసం ఏరియా, కళ్యాణ్‌నగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని మధురానగర్ బ్లాక్-ఈ, ఎఫ్, జీ, అలాహాబాద్ బ్యాంక్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని బంజారాహిల్స్ ఏడీఈ గోపి తెలిపారు.

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో..

శంషాబాద్ రూరల్: నేడు శంషాబాద్ మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని శంషాబాద్ విద్యుత్‌శాఖ ఏఈ షేక్‌బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వివరించారు. శంషాబాద్ మున్సిపాలిటీలోని రాళ్లగూడ ఫీడర్‌లోని రాళ్లగూడ, ఎయిర్‌పోర్టు కాలనీ, సిద్ధులగుట్ట కమాన్, చిన్నగోల్కొండ ఫీడర్ పరిధిలోని చిన్నగోల్కొండ, పెద్దగోల్కొండ, రషీద్‌గూడ, హమిదుల్లానగర్, పోశెట్టిగూడ,గొల్లపల్లి, బహదూర్‌గూడ,లక్ష్మీతండా, రాయికుంట తదితర ఏరియాలలో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా విద్యుత్‌ను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

హిమాయత్ నగర్ ,జూన్12: నారాయణగూడలోని బాబూ జగ్జీవన్ రామ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా నేడు(శుక్రవారం) సామూహిక రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.

స్కూల్ బస్సులపై ఆర్టీఏ కొరడా

రాజేంద్రనగర్ పరిధిలో ఆరంఘర్ చౌరస్తా, పోలీస్ అకాడమీ వద్ద, వివిధ కళాశాలలు, ప్రైవేట్ పాఠశాలల బస్సులను మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో మొత్తం 8 బస్సులను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల బస్సులు యజమానులు ఎప్పటికప్పుడు ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్‌తో పాటు రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు.
– బండ్లగూడ, జూన్ 12

ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం చేయించిన ఉపాధ్యాయులు

బంజారాహిల్స్,జూన్ 12: వేసవి సెలవులు ముగియడంతో గురువారం ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు తెరుచుకున్నాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, వెంకటేశ్వరకాలనీ డివిజన్ల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలల్లో తరగతులు ప్రారంభం కావడం విద్యార్థులు ఉత్సాహంగా స్కూళ్లకు వెళ్లారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని ఎన్‌బీటీనగర్ ప్రభుత్వ పాఠశాల, ఫిలింనగర్‌లోని రౌండ్‌టేబుల్ ప్రభుత్వ పాఠశాల, బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 7లోని గతి ప్రభుత్వ పాఠశాలతో పాటు అన్ని బస్తీల్లో ప్రైవేటు పాఠశాలలు తెరుచుకున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నోట్‌బుక్స్ ఇచ్చేందుకు రంగం సిద్ధమైంది. అన్ని పాఠశాలలకు ఇప్పటికే నోట్‌బుక్స్ చేరుకోగా పాఠ్యపుస్తకాలు రెండుమూడురోజుల్లో పంపిణీ చేయనున్నారు.

పాఠ్యపుస్తకాలు యూనిఫామ్‌ల పంపిణీ

మణికొండ : వేసవి సెలవుల అనంతరం గురువారం తిరిగి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు పున్న ప్రారంభమయ్యాయి. పలు ప్రాథమిక పాఠశాలలో నూతన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు దగ్గరుండి చేయించారు. ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె నరేందర్‌రెడ్డి వేర్వేరుగా జరిగిన సమావేశాలలో మాట్లాడుతూ సర్కారు బడులలో నాణ్యమైన విద్యా విధానం అమలు చేస్తున్నారని అనుకున్న సమయానికి మొదటి రోజే ప్రభుత్వం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫాం లు అందజేసిందని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ అన్నారు. నార్సింగ్ ప్రాథమిక పాఠశాలలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జి వెంకటేష్ యాదవ్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేశారు. కార్యక్రమాల్లో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మి శ్రీ, కుమార్, మాజీ సర్పంచ్ ఆర్ నరసింహ మాజీ కౌన్సిలర్లు కే రామకృష్ణారెడ్డి జి అమరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బి శ్రీరాములు, నాయకులు రాజేష్ యాదవ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

మైలార్‌దేవ్‌పల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీలత, హైదర్‌గూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాజ్యోతి అన్నారు. గురువారం ప్రభుత్వ పాఠశాలలు పునప్రారంభమైన సందర్భంగా విద్యార్థులకు యూనిఫామ్, నోట్, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వాణి, రాజేంద్ర నగర్ మండల పీఆర్‌టీయూ ప్రధాన కార్యదర్శి శ్రీనివాససాగర్, ఉపాధ్యాయులు సాయిప్రసాద్, భాస్కర్, రజియాబేగం, సుజాత, సురేష మధులత, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ల్లో నూతన విద్యా సంవత్సర వేడుకలు..

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

జూబ్లీహిల్స్: ప్రభుత్వ పాఠశాలల్లో నూతన విద్యా సంవత్సర ప్రారంభ వేడుకలు యూసుఫ్ గూడ, రహ్మత్ నగర్ డివిజన్లలో ఘనంగా జరిగాయి. యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కలెక్టరేట్ స్పెషల్ ఆఫీసర్ సురేష్ కుమార్ పాల్గొని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేశారు. ఎన్‌సీసీ క్యాడెట్స్ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం బి. నరసింహ, ప్రాథమిక పాఠశా హెచ్ ఎం శ్రీదేవి, ఎన్‌సీసీ అధికారి పి. ప్రభాకర్, ఉపాధ్యాయు లు శ్రీనివాసన్, నాగరాజ్, శ్రీవాత్సవ, శాంతి, టీచర్లు పాల్గొన్నారు.

రహ్మత్ నగర్ డివిజన్‌లో..

రహ్మత్ నగర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్, ఇంద్రానగర్ ఫేస్-2 ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాలలో స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు అందజేశారు.



బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని ఎన్‌బీటీనగర్ ప్రభుత్వ పాఠశాలలో పాఠాలు బోధిస్తున్న టీచర్

యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలతో స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

మణికొండ ప్రభుత్వ పాఠశాలలో ..మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కే. నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కే. రామకృష్ణారెడ్డి

హైదర్‌గూడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాజ్యోతి, ఉపాధ్యాయులు

నార్సింగిలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేస్తున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జి వెంకటేష్ యాదవ్ తదితరులు

పలు పాఠశాలలో పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ

సాంస్కృతిక కార్యక్రమాలతో స్వాగతం

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

బండ్లగూడ: రాష్ట్రంలో విద్యాభివృద్ధికి రేవంత్ సర్కార్ ఎంతో కృషి చేస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం ఆయన శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫాములను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు గొప్ప ప్రయోజకులుగా అవుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, స్థానిక నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి. కార్యకర్తలు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

హైదర్షాకోట్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు యూనిఫామ్స్‌ను పంపిణీ చేస్తున్న జిల్లా విద్యాధికారి సుశీంధర్ రావు

శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో నోట్‌పుస్తకాలు, యూనిఫామ్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయులు శ్రీలత

సర్కారు భూములు అన్యాక్రాంతం చేస్తే .. కఠిన చర్యలు

మణికొండ, జూన్ 12 : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని మణికొండ మర్రిచెట్టు వద్ద గురువారం గండిపేట తహసిల్దార్ ఎన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అన్యాక్రాంతమైన ప్రభుత్వ స్థలాలను కాపాడడం, ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలకు ప్రహరీ గోడ నిర్మించడం ఎవరైనా రైతులు ఉంటే వారికి భూభారతిలో చేర్చి సాగు చేసే రైతులకు రైతు భరోసా వంటి కార్యక్రమాలు వచ్చే విధంగా చూస్తామని తహసీల్దార్ తెలిపారు. మణికొండలోని తెలంగాణ క్రీడా ప్రాంగణాన్ని అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంత విషయంలో రెవెన్యూ యంత్రాంగం సహకరిస్తుందని హామీ ఇచ్చా రు. స్థానిక నాయకులు మణికొండ శివపురి కాలనీలో కమ్యూనిటీ హాల్ భవనానికి స్థలాన్ని కేటాయించాలని తహసీల్దార్‌కు స్థానికులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామకృష్ణా రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మణికొండలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు స్వీకరిస్తున్న రెవెన్యూ అధికారులు

చికిత్స పొందుతూ మహిళా కానిస్టేబుల్ మృతి

ఆస్పత్రి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమంటూ ఫిర్యాదు

ఖైరతాబాద్, జూన్ 12 : చికిత్స పొందుతూ ఓ మహిళా కానిస్టేబుల్ మృతిచెందింది. ఆమె మృతికి ఆస్పత్రి యాజమాన్యమే కారణమంటూ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఖైరతాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....అత్తాపూర్ హుడా కాలనీలో నివాసం ఉండే పి. విమలాకుమారి కుల్సూంపురా పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె భర్త సుంకర ప్రదీప్‌కుమార్ సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఏడు నెలల గర్భవతిగా ఉన్న విమల కుమారి కొంత కాలంగా బంజారాహిల్స్ రోడ్ నంబర్1లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స తీసుకుంటన్నారు. ఈ నెల 10న భర్త అదే ఆస్పత్రిలో చేర్పించారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆమె గర్భంలో ఇద్దరు కవలలు ఉన్నారని, అందులో ఒకరు చనిపోయారని, ఆపరేషన్ చేయాలంటూ మూడు లక్షలు ఖర్చవుతుందన్నారు. తొలుత లక్ష రూపాయలు కట్టారు. దీంతో సిజేరియన్ చేసి చనిపోయిన పాప, బతికున్న మగ శిశువును బయటకు తీశారు. దీంతో కుటుంబ సభ్యులు చనిపోయిన ఆడ శిశువు మృతదేహాన్ని బుధవారం పంజాగుట్ట శ్మశానవాటిలో ఖననం చేసేందుకు తీసుకెళ్లారు. కొద్ది సేపటికి ఆస్పత్రి వర్గాలు భర్తకు ఫోన్ చేసి మీ భార్య సీరియస్‌గా ఉందని చెప్పారు. బాబు పరిస్థితి సైతం విషమంగా ఉందని, వెంటిలేటర్‌పై ఉంచామని చెప్పారు. అదే రోజు సాయంత్రం ఫోన్ చేసి విమలాకు మారి చనిపోయిందని చెప్పారు. కాగా, వైద్యులు లక్ష రూపాయలు కట్టిన తర్వాతే చికిత్స ప్రారంభించారని, సకాలంలో స్పందించి ఉంటే తన భార్య బతికేదని భర్త ఆరోపించారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే తన భార్య చనిపోయిందంటూ ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విమలాకుమారి (ఫైల్)

కేర్ ఆస్పత్రి వర్గాల వివరణ

పి. విమలాకుమారి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉన్న సమయంలోనే ఆస్పత్రిలో చేరారు. ఆమెకు సకాలంలో చికిత్స అందించినా ఫలితం లేకుండా పోయింది. వైద్యుల నిర్లక్ష్యం లేదన్నారు. రోగిని కాపాడాలనే ప్రయత్నంతోనే చికిత్స అందించాం.

విరమణ వయస్సు పెంచొద్దు

ప్రొఫెసర్ల ఉద్యోగ విరమణ వయస్సు పెంచొద్దంటూ, వ్యవసాయ, ఉద్యాన, పశు వైద్య ఐకాస ప్రతినిధులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను గురువారం హైదరాబాద్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ యూనివర్సిటీ స్నాతకోత్సవ సభకు విచ్చేసిన సందర్భంగా కాటం శ్రీధర్, రాజ్ కుమార్ నాయక్, కవి రాజు, శంకర్ నాయక్, లోకేష్, రాజేష్‌లు వినతిపత్రం అందజేశారు.
–వ్యవసాయ యూనివర్సిటీ

ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం

హిమాయత్ నగర్ , జూన్ 12: ఓ ప్రైవే ట్ దవాఖానలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటన నారాయణగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ వివరాల ప్రకారం.. నారాయణగూడలోని వెంకటేశ్వర కాలనీలో నివాసం ఉండే డాక్టర్ వెంకటరమణ ఐదు అంతస్తుల భవనంలోని మొదటి, రెండో అంతస్తులో ఎక్సెల్ దవాఖాన నడిపిస్తున్నారు. అదే భవనంలో వెంకట్ రమణ కుటుంబ సభ్యుల తో కలిసి ఉంటున్నారు. విద్యుత్ వైర్ల నుంచి అకస్మాతుగా మెరుపులు రావడంతో మొదటి అంతస్తులోని లోపల దట్టమైన పొగలు నిండిపోయి మంటలు వ్యాపించాయి. అగ్నిమాపక సిబ్బందిని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటన సమయంలో లోపల ఉన్న ఐదుగురు రోగులతో పాటు వైద్యులు, సిబ్బం ది సురక్షితంగా కిందకు దిగారు. విలువైన ఫర్నిచర్, ఏసీ, ఇతర పరికరాలు కాలి బూడిదయ్యాయి. మంటలు ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ చంద్ర శేఖర్ తెలిపారు.

ప్రభుత్వ బడిలో సమస్యలు

తక్షణమే పరిష్కరించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్

మణికొండ, జూన్ 12 : సెలవులు అనంతరం మొదటి రోజు ప్రారంభమైన సర్కారు పాఠశాలలు సమస్యలతోనే విద్యార్థులకు స్వాగతం పలుకాయి. మణికొండ మున్సిపల్ పరిధిలోని పుప్పాలగూడ, మణికొండ ప్రభుత్వ పాఠశాలలను, బస్తీ దవాఖానలను బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ, నాయకులు గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, ఉపేంద్రనాథ్‌రెడ్డి, గోరుకంటి విఠల్, మల్లేశ్, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, మాల్యాద్రి నాయుడు, షేక్‌ఆరీఫ్, భానుచందర్ తదితరులు కలిసి గురువారం సందర్శించారు.

- పుప్పాలగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు 8 తరగతి గదులుండగా 6 గదులను కూల్చి నేలమట్టం చేసి ఆ పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో కొత్త భవనం నిర్మించడానికి శ్రీకారం చుట్టడంపై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణాలు పూర్తి కాక ఉన్న్న రెండు గదులు సరి పోవడం లేదని ఫలితంగా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతారన్నారు.
- పుప్పాలగూడలో ఉన్న బస్తీ దవాఖాన ఆవరణలో నిర్మాణ వ్యర్థాలు, చెత్తా చెదారంతో నిండి ఉన్నా పట్టించుకునే నాథుడే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు బస్తీ దవాఖానకు తాళం వేసి ఉన్న కారణంగా ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందని స్థానికులు వాపోయారు.
- మణికొండ గవర్నమెంట్ స్కూల్లో నిర్మాణ వ్యర్థాలు ఎక్కడికక్కడ పడి ఉన్న కారణంగా విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిందన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.

పుప్పాలగూడ ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

హిమాయత్ నగర్ , జూన్12: బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లాఖాద్రీ, రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, బాల సంఘం రాష్ట్ర కన్వీనర్ షేక్ మహమూద్ డిమాండ్ చేశారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం హిమాయత్ నగర్ లోని ప్రభుత్వ స్కూల్ ఆవరణలో బాలల హక్కులను కాపాడాలనే నినాదంతో చిన్నారులతో కలిసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హిమాయత్ నగర్ మండల విద్యాశాఖ అధికారి (ఐఓఎస్) సుమన్ మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. పిల్లలను పనిలో పెట్టుకోకుండా సమాజం వ్యతిరేకించాల్సిన అవసరం ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానో ధ్యాయులు మురళి, కిశోర్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు ఎన్. శ్రీకాంత్, నేతలు మాజీద్ ఆలీఖాన్, సాయి భగత్, వంశీ, భరత్ పాల్గొన్నారు.

పరిస్థితులకనుగుణంగా స్పందించాలి

ఎమ్మెల్సీ కోదండ రామ్

వ్యవసాయ యూనివర్సిటీ (హైదరాబాద్) జూన్ 12:వ్యవసాయ విశ్వవిద్యాలయం 61వ వ్యవస్థాపక దినోత్సవం గురువారం రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగాఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం పాల్గొని మాట్లాడారు. 'అద్భుతమైన వారసత్వం – భవిష్యత్తు సవాళ్లు' అన్న అంశంపై ఆయన ప్రసంగించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశ ఆహార అవసరాలు తీర్చే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ఏర్పడ్డాయని, అందులో భాగంగానే హైదరాబాద్ లోనూ 1964లో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు అయిందన్నారు. ఆ విశ్వవిద్యాలయం రూపొందించిన ఎన్నో వంగడాలు దేశవ్యాప్తంగా ఆదరణ పొందాయన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న 'రైతు ముంగిట్లో శాస్త్రత్తలు' కార్యక్రమాన్ని అభినందించారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమం కొనసాగించాలని కోదండరాం సూచించారు.

వడ్డెర సంఘం కోసం పాటుపడిన గొప్ప వ్యక్తి వేముల వెంకటేష్

వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల వెంకటేష్ అకాల మరణం చాలా బాధాకరమని మాజీ ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య పేర్కొన్నారు. గురువారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ గ్రామంలో వేముల వెంకటేష్ సంతాప సభకు ఆయన విచ్చేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వక్కుళా భరణం కృష్ణమోహన్‌రావు, మాజీ ఐపీఎస్ చిరంజీవులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ, వడ్డెర సంఘం నాయకులు ఏడుకొండలు, లక్ష్మీకాంతయ్య, మొగిలి, మారయ్య, పిట్ల శ్రీధర్, వల్లెపు శివ, మగాన్ని కృష్ణ, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు. – బండ్లగూడ, జూన్ 12

బహిరంగ ప్రకటన

తేది: 12-06-2025

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా సమాచారమివ్వునది ఏమనగా, నా క్లయింట్లు దిగువ షెడ్యూల్ నందు వివరించబడిన ఆస్తుల కొనుగోలుకు సంబంధించి సదరు ఆస్తి యజమానులతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆస్తుల వివరాలు మరియు యజమానుల పేర్లు షెడ్యూల్ నందు వివరించబడినవి. నా క్లయింట్లు పాక్షిక అమ్మక ప్రతిఫలం కూడా చెల్లించారు. ఒకవేళ ఎవరైనా వ్యక్తి షెడ్యూలు నందు వివరించబడిన ఆస్తుల నందు ఏదైనా హక్కు, వాటా, టైటిల్, క్లెయిమ్, స్వాధీనత లేదా ఏ రకమైన ఆసక్తిని కలిగి ఉన్నచో వారు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి **ఏడు (7) రోజులలోగా** సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారుని సంప్రదించగలరు. **ఏడు (7) రోజులలోగా** ఏ విధమైన క్లెయిమ్స్ రానిపక్షంలో ఏ వ్యక్తికి సదరు షెడ్యూలు ఆస్తుల నందు ఏ విధమైన హక్కు లేదా క్లెయిమ్ లేదని భావించబడుతుంది మరియు నా క్లయింట్లు మొత్తం అమ్మకం ప్రతిఫలాన్ని చెల్లించుట ద్వారా అవసరమైన డాక్యుమెంట్లు అనగా సేల్ డీడ్స్/AGPA మొ॥ రిజిస్ట్రేషన్‌తో ముందుకు సాగుతారు. ఆ తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ విధమైన క్లెయిమ్స్ అంగీకరించబడవు.

షెడ్యూల్

ఆస్తుల వివరణ	యజమానుల పేర్లు
రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్ వద్దగల బాదం అపార్ట్‌మెంట్‌లో 925.55 చ.గజాల దామాషా UDS భూమితో, ఒక కార్ పార్కింగ్, 800 చ.అడుగుల ప్లింత్ ఏరియా విస్తీర్ణం, PTIN నెం. 1100616427తో మున్సిపల్ డోర్ నెం. 6-3-905/A/2 గల మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం. 2 (102).	**వివేక్ సాగర్** (మరణించారు), ప్రాతినిధ్యం వహించు అతని న్యాయ వారసులు: **1. నేహా సాగర్**, భర్త: లేట్ వివేక్ సాగర్. **2. నిల్వి సాగర్**, తండ్రి: లేట్ వివేక్ సాగర్. **3. సుష్మా సాగర్**, భర్త: వినయ్ సాగర్, అందరి నివాసం: ఇం.నెం. 8-2-674/61/A, రోడ్, బంజారా హిల్స్, హైదరాబాద్.
రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్ వద్దగల బాదం అపార్ట్‌మెంట్‌లో 925.55 చ.గజాల దామాషా UDS భూమితో, ఒక కార్ పార్కింగ్, 900 చ.అడుగుల ప్లింత్ ఏరియా విస్తీర్ణం, PTIN నెం. 1100616429తో మున్సిపల్ డోర్ నెం. 6-3-905/A/4 గల మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం. 4 (104).	**1. క్యాత్‌లీన్ బామ్**, తండ్రి: జాన్ పియర్సన్, నివాసం: 6-3-905/A, బాదం అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.104, సోమాజిగూడ, హైదరాబాద్. **2. పి.రమేష్**, తండ్రి: పి.బిక్షపతి, నివాసం: ఫ్లాట్ నెం. 504, రాఘవేంద్ర టవర్స్, పల్తాని ఎన్‌క్లేవ్, బాలానగర్, హైదరాబాద్.
రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్ వ